# చెత్తమ్మాయి... చంటి!

పెద్దభొట్ల సుబ్బరామయ్య



ఉదయం వేళ...

మగవాళ్లందరూ అన్ని వాటాల్లోనూ తమ తమ ఉద్యోగాల మీద వ్యాపారాల మీద బయటకి వెళ్లేందుకు హడావుడి పడుతున్న వేళ... పిల్లాపీచు అందరూ తమ తమ స్కూళ్లకు తయారై వెళుతున్న వేళ... అన్ని అపార్ట్‌మెంట్లల్లోనూ ఇల్లాళ్లు తెల్లవారుజాము నుంచి కొంగులు నడుములకు బిగించి చెమటలు కక్కుతూ ఆయాసపడుతూ ఆప సోపాలు పడుతూ అష్టకష్టాలు పడుతున్న వేళ... అప్పుడే సరిగ్గా ఆ ప్రాణాంతక సమయంలో కింద ఎక్కడి నుంచో విజిల్ వినిపించింది.

బహుశా ఆ అయిదో అంతస్థులో ఈ అయిదో అపార్ట్‌మెంటులో మహారాజశ్రీ. మధుసూధనం అండ్ శ్రీమతి స్వర్ణలత మరియు వారి కుమారుడు, కుమార్తెల అపార్ట్‌మెంటులో అయిదేళ్ల కిందట బడిపంతులుగా రిటైరయి ఊరికే పనీపాటలు లేక రికామీగా కూర్చుని వున్న రామనాథం గారికి ఆ విజిల్ వినిపించలేదు.

ఈ మధ్య ఆయన ఎడమ చెవికి వినికిడి సమస్య వచ్చిపడింది. అందువల్ల ఆ విజిల్ ఆయనకు వినిపించలేదు. కానీ శ్రీమతి కోడలు గారికి పాము చెవులంటారే అటువంటి చెవులు. పొరపాటున ఆ ముదుసలి చేతిలో నుంచి సూది వంటి వస్తువు జారి కిందపడినా గభాలున గయ్యిమని వచ్చి పడిపోతుంది. రంకెలు వేసుకుంటూ. ఏదో కొంపలు మునిగిపోతున్నట్లు. దాదాపు రెండురోజులకొకసారి లేక రోజూ ఒకసారి సరిగ్గా ఈ వేళకే ఈ విజిల్ వినిపిస్తుంది. ఇహ అప్పుడు చూడాలి. ఆ అపార్ట్‌మెంటులోనూ పరిసర వాటాల్లోనూ సందడి...

'చెత్తమ్మాయి వచ్చింది. చెత్తమ్మాయి వచ్చింది' అంటూ అంతటా ఒకటే అలజడి. కాళ్లు తొక్కుకోవడం, విసుక్కోవడం, ఓపిక లేనివాళ్లయితే 'ఊరికే తిని కూర్చోకపోతే ఆ చెత్త బుట్ట తీసుకెళ్లి కింద పడేసి రాకూడదూ' అని, మొగుళ్లను 'ఆ గడ్డం తర్వాత గీసుకోవచ్చు. ముందు చెత్త సంచి కింద పడేసి రండి' అని, పిల్లలనయితే 'బాబ్బాబూ! చూస్తున్నావుగా నా అవస్థ. పనితో ఛస్తున్నాను' అని వివిధ స్వరాలతో రకరకాల మాడ్యులేషన్‌లతో నసుగుతూ, గొణుగుతూ, బతిమాలుతూ అందరు ఇల్లాళ్లు, కొందరయితే 'నాకు తప్పదుగా. ఈ జన్మకింతే' అని విసుక్కుంటూ తామే చెత్త సంచులు, చెత్తబుట్టలూ మోసుకొని కిందకి వెళుతుంటారు.

శ్రీమతి స్వర్ణలతగారు చీర పైకి కట్టుకొని కొంగు నడుముకు బిగించి గుమ్మంలోకి వచ్చి అరుస్తున్నట్లు 'మిమ్మల్నే... చెత్తమ్మాయి వచ్చింది. కాస్త లేచివచ్చి ఈ బుట్ట తీసుకెళ్లి కింద పడేసిరండి. లేకపోతే రోజల్లా దోమలు చేరి చంపుతాయి. పిల్లులన్న ఇల్లు. ఇక రోగాలు రొచ్చులు వొస్తే ఛస్తాము!' అన్నది.

రామనాథం గారు ఏమీ తోచక నిన్నటి పేపరు తిరగేస్తున్నవాడల్లా ఉలిక్కిపడి లేచాడు 'అలాగే అలాగే' అంటూ. అక్కడికి ఆవిడగారు దయతో మామగారికి మహానందాన్ని ప్రసాదించే గొప్ప పని అప్పచెప్పినట్లు అభినయిస్తూ 'అంతకంటేనా?' అని లోలోపల గొణుక్కుంటూ లేచాడు. అవతలి బాల్కనీలో వుంటుంది చెత్తబుట్ట.

నిలువెత్తున అంటే అతిశయోక్తి ఏమోగాని మొత్తానికి చిన్నదేమీ కాదు. పైగా నానావిధ చెత్త చెదారమూ కూరగాయల తొక్కలు, ఉల్లిపాయ పొట్టు, కాగితాల ముక్కలు, వంటికి కాక, ఇంకా అనేక రకాల బీభత్స అశ్లీల మురికి పదార్థాలతో నిండి పొంగి పొర్లుతూ వుంటుంది అది. దాన్ని కోడలు గారు అక్కడ నిలబడి వుంది కాబట్టి పూలబుట్టగా సంభావించి అమిత ఆసక్తితో సభక్తికంగా ఎత్తిపట్టుకొని ఇవతలికి తెచ్చి మెట్లు దిగడం మొదలు పెట్టాడు. ఇన్ని మెట్లు దిగేటప్పుడు బాగానే వుంటుంది. మళ్లీ పైకి రావాలి కదా. ఇహ అప్పుడు వుంటుంది బాధ. అక్కడక్కడ ఆగుతూ కాళ్లనొప్పులతో మూల్గుతూ మూలుగుతూ రావాలి పైకి.

కిందకి వెళ్లగానే చెత్తమ్మాయి అప్పటి వరకు అవతలి గట్టు మీద కూర్చుని అందర్ని చూస్తూ

## హైకూలు

– వి.సతీష్‌కుమార్ రెడ్డి



కుగ్రామమై పోయింది
ప్రపంచం
సంగ్రామమై పోయింది
జీవనం



పడుచు వయసు కదా!
'పక్క'దారి పట్టింది
ప్చ్! జీవితమే
పల్టీ కొట్టింది

గుడారంలో ఒంటెలా
విదేశీ సంస్కృతి
'బయట' చేరింది
భారతీయత

ఆనందిస్తున్నదల్లా ఈ పెద్దాయనను చూసి లేచి వచ్చింది. ఆమెకిది అలవాటే. ఆయన్ను చూస్తే లేచి ఎదరొచ్చి చెత్తబుట్టను అందుకుంటుంది. చెత్త అంతటినీ బండిలో వేసి ఖాళీ బుట్టను ఆయన చేతి కందిస్తూ వుంటుంది. రామనాథం గారు బుట్ట ఆమె చేతికందించి నవ్వుతూ నిలబడ్డాడు. ఆమె రోజూ ముక్కుకు, నోటికి అడ్డం కట్టుకున్న గుడ్డ తొలగించి నవ్వేది. ఇవ్వాళ ఎందుకో ఆమె వాలకం వేరుగా వుంది. మొహం మీది గుడ్డ తొలగించి మౌనంగా నిలబడి పోయింది. ఆయన పలకరిస్తే బదులు పలకలేదు.

మొదట్లో ''అందరూ నిన్ను చెత్తమ్మాయి, చెత్తమ్మాయి అంటూంటే బాధగా వుండదా?'' అని అడిగాడొకసారి. 'బాధ ఎందుకయ్యా? వాళ్లేమీ తప్పుమాట అనడం లేదే. పొట్టకూటి కోసం చేస్తున్న పని ఇది. అట్టాగే అంటారు. తాసీల్దారు పని చేసేవాడు తాసీల్దారు, కలెక్టరు పని చేసేవాడు కలెక్టరు. పోలీసు పని చేసేవాడు పోలీసు. ఇదీ అంతే...నేను చెత్త పని చేస్తున్నాను కాబట్టి చెత్తమ్మాయినే'అన్నది తమాషాగా నవ్వుతూ.

'ఇవాళ ఎందుకట్లా వున్నావు?' అని అడిగాడు. మళ్లీ ''మీ ఆయన నువ్వూ గొడవపడ్డారా?''

'కొత్తేముంది? ఎప్పుడూ వుండేదేగా? ఆడొక మృగం. ఈ జన్మకు మారడు. నా బతుకింతే' అన్నది దీనంగా.

రామనాథం గారు దిగులుగా నిలబడి వుండిపోయాడు.చెత్తమ్మాయి పేరు చంటి. అసలు పేరు ఏమిటో దానికే తెలియదు. ఏడో క్లాసు వరకూ కార్పొరేషన్ స్కూల్లో చదివింది. మంచి మార్కులతోనే పాసయ్యింది కూడా. అయితే అక్కడితో చదువు ఆగిపోయింది. తల్లి దాని చిన్నప్పుడే పోయింది. తండ్రి చిన్న తరహా దర్జీ. చేతినిండా పని వుండేది కాదు. పని వున్నప్పుడూ కూడా చేసేవాడు కాదు. సైన్యంలో పని చేసి వచ్చానని అందరి దగ్గరా గప్పాలు కొడుతూ కాలక్షేపం చేసేవాడు. పెళ్లాం పోయిన తర్వాత మిషనెక్కిన పాపాన పోలేదు. పూటకో బీడి కట్ట తగలెయ్యడం. సొల్లు కబుర్లు చెప్పడం తప్ప పని చేసేవాడు కాదు. పెళ్లాం బతికున్నన్నాళ్లు ఆమె కష్టార్జితం తగలేశాడు. చంటికప్పుడు పదిహేనేళ్లు.

ఇక బతుకు బరువంతా దాని నెత్తినే పడినట్టయింది. తండ్రి కాస్తో కూస్తో సంపాదించడం, ఆవొచ్చిం దాన్తో చవకబారు మద్యం తాగి ఎక్కడో ఒకచోట పడిపోవడం... ఇలా తయారైంది పరిస్థితి.

రామనాథంగారి సలహా సంప్రదింపులతో నలుగురైదుగురు ధనికుల ఇళ్లలో పనికి కుదిరి కష్టపడుతూ వుండేది. అప్పుడు తటస్థ పడ్డాడు సహదేవుడు. వాడికీ ఎక్కు వయసు లేదు. ముందూ వెనుకా ఎవరూ లేరు వాడికి. రికామీగా తిరుగుతూ చిల్లర దొంగతనాలు చూస్తూ సినిమా టిక్కెట్లు బ్లాకులో అమ్ముకుంటూ సరదాగా కాలం గడిపేస్తున్నాడు. జల్సాగా తిరగడం నేర్చాడు వాడు.

స్థానిక పోలీసు స్టేషన్లలో పెట్టే కేసుల రికార్డుల్లోకి కూడా ఎక్కాడు. అయితే పోలీసులతో సరదాగా వుంటూ కొన్ని కొన్ని సందర్భాలలో ఇన్‌ఫార్మర్‌గా వుంటూ వాడు జాగ్రత్తగానే కాలం గడిపేవాడు. చంటి తండ్రి ఏ శుభముహూర్తంలోనో మంచి బుద్ధి పుట్టి ఆ ఇద్దరికీ ముడిపెట్టి ఆ తర్వాత ఎక్కువ కాలం గడవకుండానే కన్నుమూశాడు.

చంటి మొగుడిని దారిలో పెట్టేందుకు ప్రయ

త్నించింది. బుద్ధిగా ఏదైనా పని చేసుకోమని కుదురుగా వుండమనీ నిరంతరం చెవినిల్లుకట్టుకొని పోరుతూ వుండేది. వాడు ఖాతరు చేసేవాడు కాదు. క్రమ క్రమంగా కాలం గడిచేకొద్దీ పరిస్థితి మరింత దిగజారి పోయింది. వాడు పెద్ద పెద్ద వాళ్లతో తిరగడం, పెద్ద పెద్ద గొడవల్లో చిక్కుకోవడం సహించలేకపోయింది. ఈ నిలకడ అయిన ఉద్యోగం అదీ రామనాథం గారి పలుకుబడితో సంపాదించుకున్న తర్వాత క్రమంగా వాడిని దూరంగా వుంచింది. అయితే వాడు దాన్ని వొదిలి పోలేక, తన వరస మార్చుకోలేక సతమతమవుతూ వుండేవాడు. ఇట్లా రిస్తుబిస్తుగా వున్న సంసారంలో ఒక పసిపిల్ల పుట్టుకొచ్చింది. తన ఉద్యోగమే తన లోకంగా చంటి కాలం గడుపుతున్నది.

ఇలా వుండగా వారం రోజుల కిందట పోలీసులు ఇంటిమీదికొచ్చారు. సహదేవుడి ఆచూకి కోసం. చంటి మీద ఒత్తిడి పెంచారు. వాడింటికి రావడం లేదనీ, వాడి మొహం చూసి నెల దాటిందనీ, ఎక్కడున్నాడో తెలియదనీ ప్రాధేయ పడింది. ఇంటికొస్తే అప్పగిస్తానని భరోసా కూడా ఇచ్చింది.

వాడు ఒకనాటి రాత్రి చుక్కతెగిపడినట్లు రానే వచ్చాడు. చంటి తలుపు తియ్యలేదు. వెళ్లి పోలీసులకు లొంగిపొమ్మన్నది. అరిచింది. ఏడిచింది. వాడు అలాగే ఇంటి ముందు కూలబడి పోయాడు. తిండిలేదు. పశ్చాత్తాప పడుతున్నానన్నాడు. పోలీసులకు లొంగిపోతానని ఏడ్చాడు. ఒక్కసారి పెళ్లాం పిల్లల ముఖాలు చూసి వెళ్లిపోతానని ప్రాధేయపడ్డాడు. అర్ధరాత్రి వేళ చంటి మెత్తబడి తలుపు తీసింది. చాపచుట్టగా పడి వున్న మొగుడిని 'లోపలకిరా... సలికి గడ్డకట్టుకు సచ్చిపోతావు తెల్లారేసరికి' అని లోపలకి రానిచ్చింది.

ఉన్నదేదో పెట్టింది. తిన్నంతసేపూ బుద్ధులు చెబుతూనే వుంది. 'ఇంటిపట్టున వుండు. రామనాథం అయ్యగారు నీకూ ఏదో పని ఇప్పిస్తాడు. బుద్ధిగా చేసుకో. నేనున్నాను నీకు. నాకెవరున్నారు చెప్పు!' అంటూ అనేక విషయాలు మాట్లాడింది. వాడు అన్నింటికి తలూపాడు. ఇక చిల్లర తిరుగుళ్లు మానేస్తానన్నాడు. బుద్ధిగా వుంటానన్నాడు. కష్టపడి బ్రతుకుదాం ఇద్దరం అన్నాడు. ఇంక చాలు అన్నాడు. ఇంతా చేసి తెల్లవారకుండానే పెళ్లాం కంటే ముందే లేచి ఆ కిందటి రోజు చంటి తెచ్చుకున్న డబ్బులు, అంతకు ముందు దాచుకున్న డబ్బులు, అన్నీ ఏమీ మిగలకుండా మూట కట్టుకొని, పడుకున్న చాపకైనా చెప్పకుండా పారిపోయాడు. మర్నాడు రామనాథంగారితో ''ఎదవసచ్చినోడు. ఈసారి రానీయండి. కాళ్లిరగొడతాను..'' అన్నది . లోలోపల 'మొగుడు మళ్లీ ఏయే గొడవల్లో చిక్కుకొని బాధపడతాడో...' అనుకుంటూనే ఇక మళ్లీ చంటి దాని ముఖానికి గుడ్డా, చెత్తబండీ అన్నీ మామూలే..

★




## 25 కార్లు, 8 బైకులు గోవిందా! గోవింద!!

విజయ్ హీరోగా నటిస్తోన్న తమిళ చిత్రం 'కుర్వి' షూటింగ్, సేలంలో *15* రోజుల పాటు జరిగింది. ఈ షూటింగ్‌కి *25* కార్లు, *8* బైకులు అవసరమయితే వాటిని ట్రావెల్ ఏజెంట్ షణ్ముఖ సుందరం ఏర్పాటు చేశాడు. సేలంలో షూటింగ్ పూర్తవ్వడంతో సిబ్బంది కేరళ వెళ్ళిపోయింది. అక్కడ కుర్వి షూటింగ్ జరుగుతోంది. అయితే షణ్ముఖ సుందరానికి సేలంలో ఎవరయితే తమ తమ కార్లను, బైకులను అద్దెకిచ్చారో వారికి, సేలంలో షూటింగ్ పూర్తయినా ఇంకా వాహనాలు చేరకపోవడంతో అవన్నీ కేరళ షూటింగ్‌లో పాల్గొంటున్నాయని ఊహించుకుంటూ, అద్దె భారీగా ముడుతుందని ఆనందిస్తుండగా వారికో కోలుకోలేని దెబ్బ తగిలింది. అందరిలాగే అద్దెకు కారిచ్చిన ఓ సేలం పెద్ద మనిషి. తను అద్దెకి ఇచ్చిన కారులోనే ప్రయాణించాల్సి రావడంతో...ఆ కారులో ప్రయాణిస్తూ 'ఇదెవరి కారో తెలుసా?' అని డ్రైవర్ని అడిగి, 'ఈ కారు నాది! ఆ సంగతి తెలుసుకో!' అన్నట్టుగా ఫోజిచ్చాడు. ఆ ఫోజుని పట్టించుకోకుండా కారు డ్రైవర్ ' ఈ కారు నాది! ఎవరిదో అంటారేంటి' అడిగాడు డ్రైవర్. 'నీదా! ఈ కారు నాదయ్యా! నేను సినిమా షూటింగ్ కోసం దీన్ని అద్దెకి ఇచ్చాను' గగ్గోలుగా అరిచాడు అసలు కారు ఓనర్. 'మీరెంతగా అరిచినా ఈ కారు నాది! దీన్ని నేను షణ్ముఖ సుందరం దగ్గర *30,000* రూపాయలకు కొన్నాను' అన్నాడు డ్రైవర్. దాంతో మతి పోయినట్టయిన కారు ఓనర్, తను తెలుసుకున్న విషయాన్ని తనలాగే కార్లని అద్దెకిచ్చిన మిగిలిన ఓనర్లకి తెలియజేయడంతో వాళ్ళంతా షణ్ముఖ సుందరం కోసం పరిగెత్తారు. పరుగెత్తి పాపం అలిసిపోయారే తప్ప వారికి షణ్ముఖ సుందరం కనిపించలేదు. అప్పటికే అతను పరారయ్యాడు. దాంతో పాపం ఓనర్లంతా ఈ విషయాన్ని సేలం పోలీసు కమీషనర్‌కి తెలియజేసి, 'మా కార్లు మాకిప్పించండి సార్' అంటే 'ముందు సుందరం దొరకాలి కదా' అన్నాడాయన. పోలీసులు సుందరం వేటలో పడ్డారు.